విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

బుధవారం 18 సెప్టెంబర్ 2024 8 పేజీలు

పారిశుధ్యం..భద్రతకు ప్రాధాన్యం

ప్రభుత్వాసుపత్రుల ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర-ఒంగోలు : ఆస్పత్రులలో పారిశుధ్యము, భద్రత అత్యధిక ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. జిల్లాలోని వివిధ కేటగిరీల ప్రభుత్వ ఆస్పత్రుల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా ఆస్పత్రుల వారీగా ఉన్న సిబ్బంది, విధుల కేటాయింపు, పారిశుద్ధ్యము, భద్రత, వివిధ పనులలో పురోగతి, హెచ్.డి.ఎస్. నిధుల లభ్యత, ఎన్.టి.ఆర్. వైద్య సేవలు లభిస్తున్న తీరు, ఎంప్యానల్మెంట్ సమస్యలు, మెడిసిన్స్-సర్టికల్స్ లభ్యత తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ చెప్పారు. ఆస్పత్రులలో పారిశుద్ధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు వైద్యులకు రక్షణ విషయంలోనూ, మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురి కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వైద్య శాఖపై సమీక్ష నిర్వహిస్తానని ఆమె స్పష్టం చేశారు. డి.ఎం.హెచ్.ఓ సురేష్ కుమార్, డి.సి.హెచ్.ఎస్. శేషకుమార్, రిమ్స్ సూపరింటెండెంట్ దుర్గాదేవి. ఎన్.టి.ఆర్. వైద్య సేవ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ హేమంత్, డి.ఐ.ఓ. పద్మజ, ఆర్.బి.ఎస్.కే. కో ఆర్డినేటర్ భగీరథీ, డి.పి.ఎం.ఓ. వాణిశ్రీ, అన్ని కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, పాల్గొన్నారు.

పోషకాహార లోపంపై ప్రత్యేక దృష్టి

పోషకాహార లోపంపై ప్రత్యేక దృష్టి అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలెవరూ తీవ్ర పోషకాహార లోపంతో బాధపడకూడదని జిల్లా కలెక్టర్ శ్రీమతి.ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. ఇలాంటి వారిని గుర్తించి, వయసుకు తగినట్టుగా ఎత్తు, బరువు ఉండేలా తగిన ఆహారం అందించాలన్నారు. ఐ.సి.డి.ఎస్. అధికారులతో మంగళవారం ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల ఎత్తు, బరువును లెక్కించడంలో అవసరమైతే అంగన్వాడీ వర్కర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఉద్దేశపూర్వకంగా విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యవేక్షణా లోపం ఉంటే సి.డి.పి.ఓ.లపైనా చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం కచ్చితంగా అందేలా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐ.సి.డి.ఎస్.పి.డి. మాధురి, సి.డి.పి.ఓ.లు పాల్గొన్నారు.

సాంకేతిక ఉన్నత విద్యను అందిస్తాం

'సామ్యూల్ జార్జి' వర్ధంతిలో మాజీ మంత్రి సురేష్

విశాలాంధ్ర-మార్కాపురం : వెనక బడిన పశ్చిమ ప్రకాశానికి సాంకేతిక ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో 'జార్జి' విద్యాసంస్థలు స్థాపించటం జరిగిందని, బడుగు, బలహీన వర్గాలకు తమ విద్యాసంస్థల ద్వారా ప్రయోజనం చేకూరుతుందని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్వర్గీయ సామ్యూల్ జార్జి 18వ వర్ధంతి, జార్జి స్మృతి- 2024ని పురస్కరించుకొని పట్టణంలోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా జార్జి సమాధి వద్ద సురేష్, కమిషనర్ విజయలక్ష్మి దంపతులు నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సురేష్ మాట్లాడుతూ జార్జి ఆశయ సాధనకు కృషి చేసి జార్జి విద్యాసంస్థల ద్వారా పేదలకు ఉన్నత విద్యను మరింత చేరువ చేస్తామన్నారు. ఈ క్రమంలోనే జార్జి ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ గుర్తింపు రావడం సంతోషంగా ఉందని, కళాశాలను రాబోయే సంవత్సరాల్లో డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి తీసుకు పోవడానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం కళాశాలలోని శామ్యూల్ జార్జి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజా జయరావు, ఎస్జిఐటి ప్రిన్సిపాల్ సి హెచ్.రాజాబాబు పాల్గొన్నారు.

ఎనర్జీ స్టోరేజ్ కేపిటల్‌గా

ఏపీని మార్చుతాం

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్-2024లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు,మానవ వనరుల గురించి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఏపీలో పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాము కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా సౌర,పవన విద్యుత్ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజి సాంకేతికత కూడా వినియోగిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలను అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్‌ను కేరాఫ్ అడ్రస్‌గా నిలిపే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ఎనర్జీ క్యాపిటల్‌గా గుర్తింపు తీసుకొస్తామన్నారు.

నిద్రపోతున్న నిఘా

క్షీణిస్తున్న శాంతిభద్రతలు

- పట్టపగలే చోరీలు.. గుంపులుగా కొట్లాటలు
- నిత్యం ఆకతాయిల దాడులు, హత్యలు
- అర్ధరాత్రులు రోడ్లపైనే యువత
- పబ్లిక్ పోలిసింగ్ అంతంత మాత్రమే

చనిపోయే ముందు రక్తం కారుతూ సాయం కోసం అర్థిస్తున్న మృతుడు యేసుబాబు (ఫైల్)

మర్రిపూడిలో ఎస్టీలపై గుంపుగా దాడికి యత్నిస్తున్న దుండగులు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : బాపట్ల జిల్లాలో రోజు రోజుకు శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. నిత్యం దాడులు గుంపులు గుంపులుగా కొట్లాటలకు పాల్పడటం పరిపాటిగా మారింది. పోలీసులు కఠినంగా వ్యవహరించక పోవటంతో జిల్లాలో తరచుగా ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. ప్రధానంగా బాపట్ల, చీరాల, అద్దంకి పట్టణాల్లో ఆకతాయిలు రెచ్చిపోతున్న ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

- బాపట్ల మండలం సూర్యలంక సమీపంలో కొన్ని రోజుల క్రితం వడ్డీ వ్యాపారం చేసుకునే బాచు యేసుబాబును అతి దారుణంగా గొంతుకోసి పరారయ్యారు. రక్తం కారుతూ సూర్యలంక సమీపానికి వచ్చి సుమారు 45 నిమిషాల పాటు చావుబతుకుల మధ్య పోరాటం చేస్తూ ఏ ఒక్కరు ఆసాయం అందించకపోవటంతో మృతి చెందాడు. నిత్యం రద్దీగా ఉండే సూర్యలంక రోడ్డులో జరిగిన ఈ దారుణ ఘటన పోలీసుల నిఘా వైఫల్యాన్ని వెలెత్తి చూపిస్తోంది.

- బాపట్ల మండలం మర్రిపూడి గ్రామంలో ఎస్టీ మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన అగ్రవర్ణాలకు చెందిన యువకుడికి ఇలా చేయటం తప్పు మంచి పద్ధతికాదని చెప్పినందుకే అగ్రవర్ణాలు ఎస్టీల ఇళ్లపై కర్రలతో ముకుమ్మడిగా దాడి చేసేందుకు యత్నించటంతో ఎస్టీలు బయపడిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన తమకు సరైన న్యాయం భరోసా లేదని మేము ఆ ఇళ్లకు వెళ్లాలంటే భయంగా ఉందని ఎస్టీలు భయాందోళనకు గురవుతున్నారు.

- బాపట్ల పట్టణంలోని దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయి. వీటితో పాటు అర్ధరాత్రి వేళల్లో ఇంటి ముందు ఉంచిన వాహనాల్లో పెట్రోల్ దొంగతనం చేస్తున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నాయి.

- అద్దంకి నియోజకవర్గంలోని ధర్మవరం గ్రామంలో వైసీపీ,టీడీపీ వర్గీయులు మధ్య జరిగిన రాళ్ల దాడిలో పదుల సంఖ్యలో వ్యక్తులకు గాయాలైయ్యాయి. కొంతమందికి తలలు పగిలి తీవ్ర రక్తస్రావం అయ్యింది. పోలీసులు నిఘా భద్రత లేకపోవటం వలనే పక్కా ప్లాన్‌గా దాడి జరిగిందనే వాదన వినపడుతుంది.

- చీరాల నియోజకవర్గంలో రోజు రోజుకు ఆకతాయిల ఆగడాలు పెరిగిపోతున్నాయి. అర్ధరాత్రుల్లో యువత జాతీయ రాహదారులపై గుంపులుగా చేరుతున్నారు. దొంగతనాలు, లైంగిక ఘటనలు, కొట్లాటలు, చీరాల, ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా గొడవలు జరుగుతున్నాయి.

- జిల్లా పోలీస్ బాస్ తుషార్‌డూడీ అర్ధరాత్రి గస్తీని ముమ్మరం చేయాలని అర్ధరాత్రుల్లో తరచుగా కనిపించే వ్యక్తులను ఆటకట్టించాలని పబ్లిక్ పోలీసింగ్‌ను ముమ్మరం చేసి శాంతిభద్రతలకు విఘాతం కల్గించే వ్యక్తులపై లాఠీ ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు.

నేటికీ కొనసాగుతున్న కుల వ్యవస్థ

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు

- చింతల పీహెచ్‌సీ డాక్టర్లు అందుబాటులో లేక రోగులు ఇబ్బందులు
- ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పకడ్బందీగా అమలు చేయాలి
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు పరచాలి
- కుల వ్యవస్థను రూపుమాపాలి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : గ్రామాలలో, పట్టణాలలో కుల వ్యవస్థ నేటికీ కొనసాగుతుందని పాలకులు అటువంటిది ఏమీ లేదని చెబుతూనే కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న దోర్నాల గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి తిరుమలయ్య అధ్యక్షతన దళితుల స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో నేటికీ కుల వ్యవస్థ రూపుమాపలేదని పాలకులు దళితులను ఓటు బ్యాంకుగా చూస్తూ వారి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన తర్వాత వారి స్థితిగతులు ఎటువంటి మార్పులు తీసుకురాకపోగా అంటరాని వారిగా వివక్షత చూపిస్తున్నారని అది కలెక్టర్ నుంచి అటెండర్ వరకు ఈ విధానం కొనసాగుతుందని రాజకీయాల్లో రాష్ట్రపతి నుండి పంచాయతీ సర్పంచ్ వరకు మినిస్టర్ అయినా సరే కుల వివక్ష ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. చిన్న దోర్నాల గ్రామంలో అంగన్వాడి పాఠశాల ఎస్సీ కాలనీలో ఉండవలసిన ఆ పాఠశాల ను ఆ పాఠశాల స్థలం లేదని కారణంతో అగ్రవర్ణాల రాజకీయ ప్రాబల్యంతో పెత్తందారులు ఉండేటువంటి ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం శోచనీయమని అన్నారు నేటికీ ఈ గ్రామంలో సైడ్ కలవలేక వర్షం వచ్చినప్పుడు ఇళ్లల్లోకి నీరు వస్తున్నాయని మౌలిక వసతులు సరిగా లేక ఎస్సీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు చింతల్ పిహెచ్సిలో ఇద్దరూ ఉన్నప్పటికీ అక్కడ ఉన్న చెంచు గిరిజన ప్రజలకు వైద్యం అందించకుండా నామమాత్రంగా వచ్చి వెళ్తున్నారని ఆ గ్రామ ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. బయన్న స్వామి గూడెం చెంచు గురిజన విద్యార్థులు 15 మంది విద్యార్థులు చిన్నదోరణాలకి దాదాపుగా 5 కిలోమీటర్లు నుండి చదువుకొనుటకు రావాల్సి వస్తుందని అందుకు ప్రభుత్వం ప్రయాణ వసతిని కల్పించాలని కోరారు. చిన్న దోర్నాల గ్రామంలో గతంలో ప్రభుత్వం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని పట్టాలు కూడా మంజూరు చేసిందని కానీ ప్రభుత్వ అధికారులు ప్లాట్లను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన దుయ్యబట్టారు ఎస్సీ నిధుల నుండి ఎస్సీ పాలెం పక్కనే డ్రిఫ్ బోరు ఏర్పాటు చేసి నీళ్లు ఎస్సిలకు లేకుండా అగ్రవర్ణాలకు ఏర్పాటు చేసుకున్నారని ఆయన దృష్టికి గ్రామ ప్రజలు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఎస్సీ సప్లై నిధులను ప్రభుత్వం ఎస్సీలకు మాత్రమే ఖర్చు చేయాలని ఆయన అన్నారు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని 41 నోటీస్ ఇచ్చి పోలీసు వారు చేతులు దులుపుకుంటున్నారని ఇది సరైనది కాదని నేటికీ ఎస్సీలు వివక్షతను ఎదుర్కొంటున్నారని వారి పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించాలని అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, యలాగపాటి రాజయ్య (విశ్వం),దానమయ్య, పెద్ద దావీదు, ఏబు, గరికపాటి ప్రసాద్, రాజు, వెంకటయ్య, తంగిరాల ఏసు, జడ్డా ప్రకాశం, తంగిరాల సామ్యేలు, వెలగపాటి జోసెఫ్, పూర్ణకంటి దేవయ్య, మంత్రు నాయక్ అబ్రహం,ఆవులయ్య, అచ్చయ్య వెలగపాటి సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని అనుములపల్లి వద్ద గల శ్రీ మంజునాథ ఆయుర్వేద వైద్యశాల యందు ఆయుర్వేద వైద్యులు శ్రీ ఆకుల నాగేశ్వరుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ నాయకుల సమక్షంలో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకురాలు మాజీ సర్పంచ్ శ్రీమతి నారిశెట్టి వీరమ్మ, తెలుగుదేశం రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్, రాచర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పుట్ట బాలకృష్ణ, నారిశెట్టి కరుణాకర్, రాచర్ల టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు దప్పిలి కాశిరెడ్డి, బిజెపి నాయకులు పులి నారాయణ తదితర నాయకులు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన గృహాలు ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద 2019 నుంచి ఇప్పటివరకు మంజూరై నిర్మాణాలను పూర్తి చేసిన మండల కేంద్రమైన కొనకనమిట్లలోని, పానుగోటి సావిత్రమ్మ ,గంద్ర పెద్దక్క గృహాలను మంగళవారం మండల స్థాయి అధికారులు, మండల టిడిపి నాయకులు ప్రారంభించారు. ఇంటి తాళాలను గృహ లబ్ధి దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి, తాసిల్దార్ ఆవుల సురేష్ హౌసింగ్ ఏఈ బాలునాయక్, మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు, తెలుగు యువత నాయకుడు ముప్పా కాటమరాజు, టిడిపి మాజీ అధ్యక్షుడు వరికుట్టి వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు కాశిరెడ్డి తాతిరెడ్డివెంకటేశ్వర్ రెడ్డి ,కోణంకి సాల్మన్ ,వేయంపాటి శ్రీకాంత్ రెడ్డి, ముక్కాల శ్రీనివాసులురెడ్డి, కృష్ణారెడ్డి భయ్యా నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధు పంచాయతీ కార్యదర్శి కె రాజుకుమారి లబ్ధిదారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవపై ర్యాలీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో ఎంపీడీవో ఏ శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్లు డ్వాక్రా సంఘాల మహిళలు మంగళవారం స్వచ్ఛతహీ సేవా పై ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రాథమికఆరోగ్య కేంద్రం ఎస్సీ కాలనీ యూనియన్ బ్యాంకుమీదుగా బస్టాండ్ వరకు సాగింది .బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి అధికారులు ,పరిసరాల పరిశుభ్రత ప్రజలకు ఎంతో బాధ్యత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి, చీపురు పట్టండి చెత్తను నెట్టండి, ఇంటి ముందర నీటి నిల్వలు ఉంచ వద్దు, మంచినీటి వనరులను కాపాడుకుందాం, కలుషిత నీటిని తాగొద్దు రోగాల బారిన పడొద్దు, అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బి నరసింహారావు, ఏపీఎం గోపాలకృష్ణ పాల్గొన్నారు.

భాస్కర్ మనోజ్‌ను పరామర్శించిన 'దద్దాల'

రూ.40 వేల ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మార్రాల మాల్యాద్రి కుమారుడు మార్రాలా భాస్కర్ మనోజ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం కంబాలదిన్నె వెళ్లి భాస్కర్ మనోజున్ పరామర్శించి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ కార్యకర్తల కష్టనష్టాల్లో పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడవద్దు అన్నారు.కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నీలం వెంకట రమణయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం నక్క మాల్యాద్రి రెడ్డి, పిచ్చాలా తిరుపతిరెడ్డి, ఇరగల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ నీలం శ్రీరాములు, నీలం వెంకటేశ్వర్లు, రోసి రెడ్డి, వైయస్ రెడ్డి, వెంకటరెడ్డి, కాకర్ల నరసింహ, పిచ్చల బ్రహ్మారెడ్డి, సుబ్బారెడ్డి, హెచ్ఎంపాడు నాయకులు ఆదినారాయణ రెడ్డి, తాతపూడి నాని, గోన జేమ్స్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-వెలిగండ్ల : స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని మండలంలోని సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో సచివాలయ సిబ్బంది మంగళవారం నిర్వహించారు. వెలిగండ్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. రామచంద్ర రావు, ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్ పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత దాని యొక్క ప్రాధాన్యత మరుగుదొడ్ల యొక్క ఉపయోగము పర్యావరణ పరిరక్షణ తదితర నినాదాలు చేస్తూ అన్ని పంచాయతీల్లో ర్యాలీ నిర్వహించారు ఉపాధి హామీ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి పంచాయతీలో ఎంపీడీవో రామచంద్రరావు ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోట్రావులపాడు అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించబడినవి. ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి పాల్గొన్నారు. పోషక పదార్థాలను ప్రదర్శించి వాటి యొక్క ఆవశ్యకతను, వాటిలో ఉండే పోషకాలను తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించడం జరిగింది. సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ అన్ని రకాల పోషక పదార్థాలను తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఏవి లోపించిన పోషకార లోపం కలుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీల నుండి పిల్లలు, కౌమారదశ పిల్లల వరకు అన్ని రకాల ఆహార పోషకాలను కలిగే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక పదార్థాలతో పాటు చిరు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తీసుకోవాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తప్పక పంపాలని అన్నారు. తదుపరి గర్భవతులకు శ్రీమంతం నిర్వహించి, గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించడ మైనది. కార్యక్రమంలో ఎమ్మెస్ కే షేక్ అబిద, కార్యకర్తలు సుబ్బలక్ష్మి, సునీత హెల్పర్స్ చంద్రకళ, రత్తమ్మ ,గర్భిణీలు బాలింతలు, పిల్లలు ,కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : గాయత్రి మాత సమేత విశ్వకర్మభగవాన్ జయంతి వేడుకలు స్థానిక విరాట్ నగర్ నందు గల శ్రీ విరాట్ పోతులూరి బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం నందు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాంతి యజ్ఞమును ఆలయ అర్చకులు నొస్సం సుకేష్ ఆచారి, వెగ్గళం బద్రి నాద్‌లు నిర్వహించారు. దంపతులు భక్తిశ్రద్ధ లతో స్వామి అమ్మవార్లకు అభిషేకములు, పుష్పార్చనలు చేశారు. తదుపరి శాంతి యజ్ఞము మంగళ వాయిద్యములతో పతాక ఉత్సవం ఆవిష్కరణ జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, తీర్థ ప్రసాదములు అందజేశారు. మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి హరిబాబు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నొస్సం నాగేంద్ర చారి, ఉపాధ్యక్షులు బాల బ్రహ్మాచారి, దేవస్థానం అధ్యక్షులు దోర సానాచారి, సిద్ధాంతి శ్రీనివాసాచారి, బాలచారి, శివయ్య చారి, రామాచారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు తాసిల్దార్ ఆవుల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బందారు శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ వసంత, వీఆర్వోలు రమేష్, జానయ్య, దిలీప్ కుమార్, నాగరాజు, శ్రీకాంత్, కుమార్ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

- ఘటన స్థలాన్ని పరిశీలించిన బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి
- ఆత్మహత్యకు కారణాలు పరిశీలిస్తున్నట్లు తెలిపిన సీఐ

విశాలాంధ్ర -ఒంగోలు : జూనియర్ ఇంటర్ విద్యార్థిని భావన ఆత్మహత్య చేసుకుంది. ఒంగోలులోని మంగమూరు రోడ్‌లో గల ఒక జూనియర్ ఇంటర్ కళాశాల ఆరవ అంతస్తు పైన ఉదివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామానికి చెందిన భావన మూడు రోజుల సెలవులు అనంతరం ఈనెల 16వ తేదీ ఉదయం ఇంటి వద్ద నుండి బయలుదేరి మధ్యాహ్నానికి కళాశాలకు చేరుకుంది. మంగళవారం వేకువ జాము మూడు గంటల 45 నిమిషాల సమయంలో కళాశాల ఆరవ అంతస్తు పైకి చేరుకున్న భావన ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు పోలీసులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నాయన్నారు. విద్యార్థిని చనిపోయినప్పుడు ఆమె ఒంటిపై యూనిఫాం దుస్తులు ఉన్నాయన్నారు. ట్రిపుల్ ఐటీలో సీటు రాలేదని మనస్థాపనతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థిని యొక్క పుస్తకాలు బ్యాగ్‌ను సీజ్ చేశామన్నారు. కేర్ టేకర్ ఏం చేస్తున్నారో పరిశీలిస్తామన్నారు.

అలాగే సిసి పుటేజ్ కూడా పరిశీలిస్తామన్నారు. కళాశాలకు ఎన్ని అంతస్తులకు పర్మిషన్ ఉందో వివరాలు తెలుసుకుంటామన్నారు. పదో తరగతిలో 545 మార్కులు సాధించిన భావన మానసికంగా ఒత్తిడికి గురైనట్లు గుర్తించామన్నారు. ప్రతి కళాశాలలో సైకిల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసు కుంటామన్నారు. వన్ టౌన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ తమకు విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామన్నారు. ఘటన కారణాలను దర్యాప్తు చేస్తున్నామన్నారు. కళాశాల యాజమాన్యం తమకు పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. కేర్ టేకర్ ఘటనను చూసి అస్వస్థతకు గురయ్యాను అన్నారు. ఎఫ్ఐఆర్ నమోదుచేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. కార్యక్రమంలో తాలూకా సిఐ అజయ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘాలు, దళిత సంఘాలు కళాశాల వద్దకు చేరి నిరసన వ్యక్తం చేస్తూ, విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రూ. 8లక్షలు అందజేత

ఈ ఘటనపై హర్షిణి కాలేజి వద్ద యాజమాన్యంతో మాట్లాడిన దళిత నాయకులు నీలం నాగేంద్రం, సృజన మాదిగ, దార అంజయ్య, కాకుమాను రవిలు విద్యార్థిని తల్లికి రూ. 8లక్షలు తక్షణసాయంగా యాజమాన్యం నుంచి ఇప్పించారు.

ప్రకృతి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలి

- కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రకృతి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, పరిశుభ్రమైన భారతదేశాన్ని రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎండిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఎల్‌డిఎం శివకృష్ణ, డిఆర్‌డి ఏపిడి వై.పిచ్చిరెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై మహేష్‌ని కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన, దోర్నాల ఎస్ఐ వి మహేష్‌ను మంగళవారం దోర్నాల మండల టిడిపి నాయకులు శాలువలు కప్పి మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, ఒంగోలు పార్లమెంట్ టి ఎన్ టి యు సి, ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, ఒంగోలు పార్లమెంట్ యస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చంటి, మండల యస్సీ సెల్ అధ్యక్షుడు కటికల దానం, నాయకులు గాలి తాతిరెడ్డి, కాకర్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛత హీ సేవ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ముఖ్యమంత్రి చంద్రబాబు రాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ ఆదేశాల మేరకు దోర్నాల పట్టణంలో స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్మికులు, ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి ఈదర మల్లయ్య, చంటి, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, షేక్ మంజూరు భాష, సోమేపల్లి శేఖర్, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, ఎన్. సత్యనారాయణ, రావిక్రిందిసుబ్బరత్నం పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : సృష్టికర్తగా, ఆహార ప్రదాతగా, దేవశిల్పిగా పూజలందుకునే విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో, మండల రెవిన్యూ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. సకల కళలకు, రకరకాల వృత్తులకు ఆద్యుడు, నాగరికతకు మూలపురుషుడు అని తెలిపారు.

వినాయకుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, భక్తిశ్రద్ధలతో గణనాధుని ఆరాధిస్తారని, జ్ఞానం లక్ష్యసాధన, నైతిక విలువలు ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలను వినాయక చవితి పండుగమనకు నేర్పుతుందని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా సంతోషంగా జరుపుకుంటారని, గణనాధుడు కొత్త వెలుగులు ప్రసాదించాలని జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, పసుపు గల్లు ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడు 11వ రోజు పురస్కరించుకొని మంగళవారం నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహం వద్ద ఉన్న 15 కేజీల లడ్డును ధనలక్ష్మి రైస్ అండ్ ఫ్లోర్ మిల్ యజమాని మేడగం రాజగోపాల్ రెడ్డి, ధనలక్ష్మి దంపతులు 1 లక్ష,38 వేల రూపాయలకు పాట దక్కించుకున్నారు. నోట్ల కట్ట దండను 1,12,000కు పాట దక్కించుకున్నారు. మొత్తం రెండు లక్షల 50 వేలకు పాట పాడుకున్నారు. పూజారులు చిపుకుల రాధాకృష్ణమూర్తి, నూతలపాటి ప్రసాద్ శర్మ, నూతలపాటి వెంకటేశ్వర్లు శర్మ వేదమంత్రోచరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాధుడిని ట్రాక్టర్ తో ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల్లో వెళుతూ ప్రజలకు అభయం ఇస్తున్నాడు. గ్రామంలోని మహిళలు స్వామివారికి వారు పోస్తూ భక్తి శ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.50వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కృష్ణానది వరద బాధితులకు చేయూతనందించేందుకు మేము ముందున్నా మని హనుమంతునిపాడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు.సోమవారం కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మరియు మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ తుఫాను వరద బాధితుల సహాయార్థం కొరకు ముప్పలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ముప్పలపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి రూ.50000/- విరాళాలు వసూలు చేసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డికి అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చీకటి వెంకట సుబ్బయ్య,దేవిరెడ్డి రాజా రామిరెడ్డి,సుమిత్ర తిరుపతిరెడ్డి,మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డికి అందజేయడం జరిగింది.

ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఒంగోలులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ ఆధ్వర్యములో ఒంగోలు లో ఘనముగా జరుపుకోవటము జరిగింది. ముందుగా స్థానిక ఒంగోలులో పాత గవర్నమెంట్ హాస్పిటల్ మాతా శిశు వైద్య సాల దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుడి లో మోడీ పేరు మీద పూజా కార్యక్రమం నిర్వహించటం జరిగింది.తదుపరి మాతా శిశు వైద్య సాల లో బాలింతలకు మరియుప్రజలకు సిబ్బందికి ఆపిల్, బత్తాయి కాయలు, మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేయటము జరిగింది.ఈ సందర్భముగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా, దేశానికి మూడవ సారి ప్రధాన మంత్రి గా దాదాపు 20 సంవత్సరాల కుపైన ఇన్ని హోదాలలో ఉన్నప్పటికీ రోజులో 24 గంటలలో 20 గంటలు దేశ సేవ లో నిమగ్నమై పని చేసే మహోన్నతమైన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మి నరసింహారావు, బొద్దులూరు ఆంజనేయులు,రాయపాటి అజయ్,మాకినేని అమర సింహా, సీతారామయ్య, గుజ్జుం రంగ నాథ్, విజయా రావు, సత్యవతి, అరవింద, అల్లరి రామయ్య, కీలారు రవి యాదవ్, మధు యాదవ్,సంజీవ్ కుమార్ యాదవ్,మోజే. ఆచారి, కాట్రగడ్డ వాసు, పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ప్రవేశాలకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఎంబీబీఎస్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభం అయిందని ఈ మేరకు విద్యార్థులు వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా ఏడుకొండల రావు తెలిపారు. ఒంగోలు కళాశాల అల్లెట్మెంట్ పొందిన వారికి మెడికల్ బోర్డ్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపడుతు న్నామన్నారు. ఈ మేరకు ఆయన కౌన్సిలింగ్ తీరును పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ డా సుధాకర్ బాబు తదితరులు వున్నారు.

'స్వచ్ఛతా హీ సేవ'లో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : స్వచ్ఛత ఈ సేవ గ్రామాలలో ప్రజలందరూ బాధ్యత వహించాలని ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్, సర్పంచ్ కటికల రిబ్కా అన్నారు. మంగళవారం మండలంలోని గుడిపాటిపల్లి పంచాయితీలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ భాగస్వాములై గ్రామంలో చెత్త పెద్ద పదార్థాలు లేకుండా చూసుకోవాలని గ్రామంలో ఎటువంటి చుట్టు పక్కల పరిసర ప్రాంతాలలో చెత్తా చెదారాలను మురికిని శుభ్రపరచుకోవాలని అందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాస ఉత్సవాలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చాకలి వారి వీధి మరియు ఆకులు వారి వీధి అంగన్వాడి కేంద్రాలలో సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని మరియు పౌష్టికాహారమాస ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ సోమా వెంకట్రావు మాట్లాడుతూ మన ఇల్లు మన స్కూలు మన పరిసరాలు, మన గ్రామాన్ని ప్రతిరోజు కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణాన్ని కాపాడడం ద్వారా ఎలాంటి రోగాలు దరిచేరకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి ఉంది అని తెలియజేశారు మరియు స్వచ్ఛత ఈ సేవ అవగాహన ర్యాలీని నిర్వహించి మానవహారాన్ని చేపట్టడం జరిగింది. సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీల అందించే అన్ని రకాల పౌష్టికాహార పదార్థాలను ప్రతి ఒక్క గర్భవతి, బాలింత తమ విధిగా అందుకుని వాటిని ఆయా తల్లులు మాత్రమే వినియోగించు కొని తద్వారా వారి యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచు కోవడం ద్వారా వారి బిడ్డ యొక్క ఆరోగ్యాన్ని మరియు వారి యొక్క వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలియజేశారు. ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ సోమా వెంకట్రావు, సూపర్వైజర్ రమాదేవి పాల్గొన్నారు.

'ఆమంచి'ని కలిసిన 'సైదా'

విశాలాంధ్ర-ఒంగోలు : బాపట్ల జిల్లా డిసిసి అధ్యక్షులుగా నియమించ బడిన ఆమంచి కృష్ణమోహన్‌ని, ప్రకాశం జిల్లా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా,ఎస్సీ సెల్ స్టేట్ కో-ఛైర్మన్ ఉద్దండి మల్లికార్జున, ప్రకాశం జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కైపు వెంకట కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొద్దు సతీష్, ప్రముఖ న్యాయవాది గోరంట్ల కోటేశ్వరరావుతో పందిల్లపల్లిలో వారి స్వగృహము నందు కలిసి సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 19వ తేదీన జరగనున్న ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది.

జిల్లాస్థాయి చెస్ పోటీలకు వేంపాడు ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు మెయిన్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఇటీవల్ శ్రీనివాసరావు జిల్లా స్థాయి చెస్ పోటీలలో ద్వితీయ స్థానం సంపాదించాడు. మంగళవారం ఒంగోలులో జరిగిన చెస్ పోటీలలో ఫైనల్ పోటీలో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా మండలంలోని యుటిఎఫ్ శాఖ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

సమాచార హక్కు చట్టంపై నేడు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సమాచార హక్కు చట్టం2005 అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారుక్ అన్నారు. స్పెషల్ కమిషనర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టంపై, విధివిధానాల మార్గదర్శకాలపై, సమగ్ర చర్చ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సామాన్య ప్రజానీకం, మీడియా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛత హి,సేవ కార్యక్రమం హాజీపురం ఎస్సీ కాలనీలో పంచాయితీ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మరియు గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, గాయం సుబ్బారెడ్డి, వర్షపోగు రత్నం, దంతల సుధాకర్ పాల్గొన్నారు, మరియు హాస్పటల్ సిబ్బంది, స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యా యులు, పాల్గొని ర్యాలీ నిర్వహించి రోడ్లను శుభ్రంగా ఉంచాలని, చిల్ల చెట్లను తొలగించాలని, ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రంగా ఉండాలని ప్రజలకు తెలియపరచి మానవహారం చేయటం జరిగినది.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-పీసీపల్లి : పిసిపల్లి మండలంలోని మారెళ్ళ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి గ్రామ అధ్యక్షులు పరిమి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పిసిపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగంటి నాగేంద్రబాబును కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సహాయ సౌకర్యాలు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు "స్వచ్ఛతా హి సేవ" జరిగే కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కనిగిరి లో మంగళవారం ప్రారంభించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన కనిగిరి మున్సిపాలిటీ, మెప్మా,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం నుండి బొడ్డుచావిడి, నాజ్ సెంటర్ మీదగా పామూరు బస్టాండ్ వరకు స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత, స్వచ్ఛత కొరకు ఒక్క అడుగు, పరిసర పరిశుభ్రత అందరి బాధ్యత అనే నినాదాలతో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,కమిషనర్ డానియేల్ జోసఫ్,జెండా ఊపి ప్రారంభించారు. పామూరు బస్టాండ్ నందు మానవహారం నిర్వహించి అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో సామూహిక పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు.ప్రధాని మోది ప్రవేశపెట్టిన గొప్ప పథకం స్వచ్ఛభారత్ అన్నారు. మోది స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అన్నారు.పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంత సమాజం సాధ్యమని అన్నారు. కనిగిరిని స్వచ్ఛత హి సేవ లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖలు, మెప్మా, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 17 నుండి సెప్టెంబర్ 2 వరకు కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి శాంతి,కౌన్సలర్ అరుణోదర్, రాచమళ్ళ శ్రీనివాసరెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, అరుణమ్మ,షేక్ షరీఫ్ తో పాటు టి.డి.పి నాయకులు,బి జె పి నాయకులు కె. రమణయ్య తో పాటు, నాయకులు, శానిటేరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,ఎ.ఈ కోటేశ్వరరావు,సి.ఎమ్.ఎమ్ రఘు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మెప్మా సిబ్బంది,సచివాలయం సిబ్బంది,ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సహజ సాహితీ పురస్కార గ్రహీతలు వీరారెడ్డి, రమణారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : పట్టణానికి చెందిన ప్రముఖ కవి విమర్శకులు శాసన పరిశోధకులు డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డికి అశ్వజలకవి కె.వి. రమణారెడ్డిలకు చీరాలకు చెందిన సహజ సాహితీ సంస్థ విశిష్ట పురస్కారం ప్రకటించటం పట్ల మార్కాపురంలోని సాహితీ సంఘాలు హర్షం ప్రకటించాయి. డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి గత 50 ఏళ్ళుగా చేస్తున్న సాహితీ సేవను, వారు వెలువరించిన పుస్తకాలను సాహిత్యంపట్ల వారి నిబద్ధతను దృష్టిలో పెట్టుకొని సహజ సాహితీ సంస్థ 2024 సంవత్సరానికి గాను శ్రీమతి పార్వతీ సురేష్ స్మారక స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక చేసిందని సెప్టెంబరు నెల 22వ తేది ఆదివారం చీరాలలో జరిగే ప్రత్యేక సభలో ఈ పురస్కారాన్ని అందిచనున్నామని సంస్థ ప్రధాన కార్యదర్శి మంత్రి కృష్ణమోహన్ తెలిపారు. అలాగే గత 2 దశాబ్దాలుగా సాహితీ రంగంలో నిర్విరామకృషిచేస్తున్న వచన కవి కొంతం వెంకట రమణారెడ్డి కూడా శ్రీ మద్దూరి సూర్యనారాయణ మూర్తి లక్ష్మీ సీతమ్మ పురస్కారానికి ఎంపికయ్యారని అదే సభలో రమణారెడ్డికి పురస్కారం జరుగుతుందని నిర్వాహకులు. " తెలిపారు. పట్టణంలోని యిరువురు సాహితీ వేత్తలు పురస్కారాలకు ఎంపిక కావడం పట్ల మార్కాపురం పట్టణ రచయితల సంఘం, నెలనెలా వెన్నెల సాహితీ వేదిక, తెలుగు అధ్యాపక సంఘాలు హర్షం ప్రకటించాయి. మార్కాపురం సాహితీ ప్రతినిధులు ఓరుగంటి మల్లిక్, గోపాలుని లక్ష్మీరమేష్బాబు, పులి చంద్రశేఖర్, మద్దెల వెంకట సుబ్బారావు, డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, డి.వినోద్, వి.చంద్రశేఖర్ రెడ్డి, తోటశ్రీనివాసరావు, అంజిరెడ్డి తదితరులు పురస్కారాలకి ఎంపికయిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర-ముండ్లమూరు : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేర వని వైద్యాధికారులు ఎంజాస్మిన్, జే వెంకటేశ్వర రెడ్డి, బి మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్ లు పేర్కొన్నారు. మండలంలోని ముండ్లమూరు, మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా చిన్నారులకు డి వార్మింగ్ మాత్రలు మింగించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ చిన్నపిల్లల్లో రక్తహీనతను నివారించాలంటే డి వార్మింగ్ మాత్రలు వేయాలని సూచించారు. అదేవిధంగా పిల్లల చేత సబ్బుతో చేతులు కడిగించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక శివసదనంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, ఏనుముల నాగేశ్వరరావు, దోర్నాల మండల బిజెపి కన్వీనర్ సురవరపు గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల పెద్దారవీడు మండలాల బిజెపి కన్వీనర్లు, గండివీరారెడ్డి, బొచ్చు కోటిరెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు, స్థానిక శివసదనంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు, అనంతరం ఎర్రగొండపాలెం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఏనుముల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదరిక నిర్మూలనలో ఉద్యోగులకు వ్యాపారులకు అన్ని వర్గాల వారికి న్యాయం చేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ ఉగ్రవాదం పై ఉక్కు పాదం మోపి కత్తి ఫిరంగి లేకుండా ఉగ్రవాదాన్ని రూపుమాపిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్కడ కూడా అవినీతి మరకలు లేకుండా పరిపాలనను చక్కగా చేస్తున్నారని అధికారంలోకి వచ్చిన మూడు మాసాల్లో అభివృద్ధి ఏంటో చూయిస్తున్నారన్నారు, ఇటీవల వర్షాలకు వరదలు వచ్చిన ప్రాంతాల్లో అనునిత్యము ప్రజల వద్ద ఉంటూ వారికి కావలసిన ఆహారము మంచినీరు వంటి వసతులు తక్షణ సహాయాలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుముల నాగేశ్వరరావు, దోర్నాల పెద్దారవీడు మండలాల భారతీయ జనతా పార్టీ కన్వీనర్లు బొచ్చు కోటిరెడ్డి, సురవరం గండి వీరారెడ్డి, బొచ్చు మల్లారెడ్డి, అంబటి అల్లు రెడ్డి, షేక్ సయ్యద్ ఖాసిం పీరా, హర్షవర్ధన్ రెడ్డి, రామలక్ష్మి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, రావి క్రింది సుబ్బరత్నం, షేక్ మాబు, కొప్పుల సుబ్బారెడ్డి, మౌలాలి, ప్రభుత్వ వైద్యులు, లావణ్య, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొల్లా వెంకయ్య 26వ వర్ధంతి

విశాలాంధ్ర - మార్టూరు : ప్రముఖ మార్క్సిస్టు-లెనినిస్టు నాయకుడు, అలుపెరుగని రైతాంగ పోరాట యోధుడు,స్వాతంత్ర్య సమరయోధుడు కామ్రేడ్ కొల్లా వెంకయ్య 26వ వర్ధంతి కార్యక్రమాన్ని మార్టూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఆర్‌బ్యాక్ రాష్ట్ర కార్యదర్శి సుజాత అధ్యక్షత వహించారు. కొల్లా వెంకయ్య చిత్రపటానికి సీపీఐ(ఎంఎల్) రెడ్ స్టార్ బాపట్ల జిల్లా నాయకులు దక్కుమళ్ళ పౌలు పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ రాష్ట్ర నాయకులు మహ్మద్‌భాష మాట్లాడుతూ అసెంబ్లీ పార్లమెంట్ లో పీడిత ప్రజల ప్రజావాణిని వినిపించిన పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ కొల్లా వెంకయ్య అన్నారు. చట్టసభల్లో పోరాటం నుండి తెలంగాణ, శ్రీకాకుళ రైతాంగ సాయుధ పోరాటం వరకు అన్ని పోరాట రూపాలను ఆచరించి చూపిన విప్లవ యోధుడు కొల్లా వెంకయ్య,బ్రిటిష్ పరిపాలనా కాలం నుండి ఈ కాలం వరకు ప్రజల జీవనాధారమైన త్రాగునీరు, వ్యవసాయానికి అవసరమైన నీటిపారుదల సౌకర్యాలపై క్రమేపి పాలకుల ఆశక్తి తగ్గుతూ వస్తుందన్నారు. రైతులు చైతన్యంతో నిరంతర పోరాటంతో నల్లమడ వరదలను కొంతవరకు నివారించుకోగలిగా రంటే వరదల నివారణకు మహోద్యమాన్ని నడిపించిన నాయకులు కొల్లా వెంకయ్య అందించిన చైతన్యమే అందువల్లనే బుడమేరులో జరిగిన అంత ఘోరం నల్లమడ ప్రాంతంలో జరగలేదన్నారు.పాలకులకు హైవే రోడ్డుల మీద ఉన్న శ్రద్ధ వాగులు,నీటి కాలువలపై లేదన్నారు.విజయవాడ రెండున్నర లక్షల ప్రజల దుస్థితికి పాలకులే బాధ్యత వహించే విధంగా రైతులు, ప్రజలు ఉద్యమించాలని అలా శాశ్వత వరద నివారణ కోసం ఉద్యమించడమే కొల్లా వెంకయ్యకు మన మర్పించే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి మేకా ఇర్మియా,అఖిల భారత విప్లవ రైతు సంఘం (ఏఐకేకేఎస్) నాయకులు దేవతోటి వీరస్వామి, షేక్ బాబు, దారా సుబ్బారావు, బహుజన మహాకూటమి నాయకులు మైలా నాగేశ్వరరావు, కుల నిర్మూలన ఉద్యమం నాయకులు గద్దె రామారావు,వల్లెపు ఆంజనేయులు, పఠాన్ బాబు,ముల్లా, వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు యు.అచ్యుత రామరాజు,నేషనల్ కాంగ్రెస్ యూత్ నాయకులు పవన్, గోగు శీను,మూర్తిలి తదితరులు పాల్గొని కొల్లా వెంకయ్యకు ఘనంగా నివాళి అర్పించారు.

వరద బాధితులకు స్వయం సహాయక సంఘాల మహిళలు విరాళం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వరద బాధితుల సహాయార్థం బాపట్ల మండల సమాఖ్య,పిట్టలవానిపాలెం మండల సమాఖ్య స్వయం సహాయక సంఘాల మహిళలు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకి విరాళాల చెక్కులు అందజేశారు.రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన వచ్చిన వరదలలో నష్టపోయిన ప్రజలకు సాయం అందించాలని లక్ష్యంతో మండల సమాఖ్య పరిధిలోని స్వయం సహాయక సంఘ మహిళలు ముందుకు వచ్చి డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు బాపట్ల మండల సమాఖ్య పరిధిలోని మహిళలు రూ. 6,20,000 పిట్టలవానిపాలెం మండల సమాఖ్య పరిధిలోని మహిళలు రూ. 2,92,000 మొత్తం రూ. 9,12,000 లు మంగళవారం ఎమ్మెల్యేకి చెక్కుల రూపంలో అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదలతో సర్వం కోల్పోయిన బాధిత ప్రజలను మళ్ళీ సాధారణ స్థితికి తీసుకువచ్చి,అన్ని విధాలా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కష్టాల నుండి వరద బాధితులను గట్టెక్కించే వరకు కృషి చేస్తుందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు స్పందించి విరాళాలు అందిస్తున్న మీ అందరికీ పేరు పేరున నా వరద బాధితుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.పిచ్చిరెడ్డి మాట్లాడుతూ బాపట్ల పిట్టలవానిపాలెం మండల పరిధిలోని స్వయం సహాయక సంఘ మహిళలు మంచి హృదయంతో సహాయం చేయటానికి ముందుకు వచ్చినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మండల ఏపిఎం డి.సురేష్, పిట్టలవాని పాలెం మండల ఏపిఎం కే.సంతోష్ కుమార్, బాపట్ల మండల టీడీపీ అధ్యక్షులు యం.సాంబశివరావు,పట్టణ టీడీపీ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, జనసేన సమన్వయ కర్త నామన శివన్నారాయణ,వెలుగు కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు సుమలత, రత్నరాజు, ప్రకాష్, శివరామప్రసాద్,శ్రీధర్, గాంధీ, శేషగిరిరావు మండల సమాఖ్య అధ్యక్షులు గాలి కరుణ,కాగిత ఉదయలక్ష్మి మండల సమాఖ్య అకౌంటెలు నాగవేణి,యమునా రాణి రెండు మండలాల అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి గ్రామీణ అవాస యోజన పథకం గృహాలు ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మండలంలోని పూండ్ల గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ అవాస యోజన పథకం క్రింద నిర్మాణం పూర్తి చేసుకున్న ఇల్లు గృహ ప్రవేశాల కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు.అనంతరం సచివాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన మంత్రి గ్రామీణ అవాస యోజన పథకం కింద ఇళ్ల లేని పేద కుటుంబాలు ప్రాథమిక సౌకర్యాలతో పక్కా ఇంటిని అందించడం పీఎంఏవైజి లక్ష్యం అన్నారు.మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత ఇళ్ల నిర్మాణానికి మరింత ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.ప్రజల గృహ అవసరా లను తీర్చడమే కాకుండా వారికి నాణ్యమైన జీవితాన్ని కూడా అందిస్తుందని పిఎంఎవై యొక్క విస్తరణ సమగ్ర అభివృద్ధి సామాజిక సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు నన్నం మాణిక్యాలరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డివైన్ ఇంజినీర్ విశ్వకర్మ

విశాలాంధ్ర - చీరాల : విశ్వకర్మను ప్రపంచంలోని డివైన్ ఇంజినీర్ అని పిలుస్తారని ప్రపంచానికి అసలైన సృష్టికర్తగా పిలువబడుతున్న విశ్వకర్మ, ప్రపంచం కంటే ముందునుండే ఉన్నాడని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.చీరాల బాపనమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సృష్టికర్తగా, ఆహార ప్రదాతగా, దేవశిల్పిగా పూజలందుకునే విరాట్ విశ్వకర్మ జయంతి నిర్వహించడం సంతోషమని సకల కళలకు,రకరకాల వృత్తులకు ఆద్యుడు,నాగరికతకు మూలపురుషుడు అయిన విశ్వకర్మ జయంతి సందర్భంగా సకల వృత్తి కళాకారులకు విశ్వకర్మ భగవానుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కమిటీ సభ్యులు,టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిని లబ్ధిదారుడికి అందజేత

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక ఇందిరా కాలనీకి చెందిన షేక్ రహీమ్‌కు గతంలో ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం పూర్తిచేశారు. మంగళవారం గృహ నిర్మాణశాఖ అధికారులు, టీడీపీ నాయకులు గృహ ప్రవేశం నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ కుమార్, కార్యదర్శి సుధీర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మేఘన, టీడీపీ మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, నాయకులు కోడూరి శేషబ్రహ్మచారి, ఏవీ కృష్ణ, కొల్లా శివరామ్‌ప్రసాద్, నలిగల కిషోర్, షేక్ హుస్సేన్, షేక్ గౌస్, ఖాజావలి, శ్రీధర్, షేక్ బషీర్ ఉన్నారు.

మృతుని కుటుంబానికి యువసేన ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పిట్టవాని పాలెం : మండలంలోని రెడ్డపాలెంలో ముచ్చు సాంబిరెడ్డి గుండెపోటుతో మృతి చెందగా గాదె యువ సేన ఆధ్వర్యంలో అంత్య క్రియలకు రూ.10 వేలు గాదె యువసేన నాయకులు దేగల రవిరెడ్డి కుటుంబ సభ్యులకి అందజేశారు. కార్యక్రమంలో గోవతోటి విజయ్,తుమ్మ శివారెడ్డి,ఆలవల అశోక్ రెడ్డి,పులుగు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకే స్వచ్ఛ హి సేవ కార్యక్రమం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండల పరిషత్ ఆధ్వర్యంలో స్వచ్ఛకి హి సేవ కార్యక్రమాని మంగళవారం నిర్వహించారు.కర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరత్నం, ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ ఏలీషా బాబు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు,రాతంశెట్టి లక్ష్మణ్, గొర్ల కమల, మండల కో-ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్, గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి, కార్యదర్శి మోదీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఈ. తమ్మాజీరావు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డిడియుజీకేవై, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో బాపట్ల నైపుణ్య కళాశాలలో ఇంటర్మీడియట్ బై.పి.సి లేదా డిగ్రీ, డిప్లొమా, పీజీ నందు ఫిషరీస్ సబ్జెక్టు చదివిన 18 సంవత్సరాల వయస్సు నుంచి 35 సంవత్సరాల వయస్సు లోపు నిరుద్యోగ యువతి,యువకులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు నైపుణ్య కళాశాల కో-ఆర్డినేటర్ ఎం.బుల్లయ్య 9346280289 టోల్ ఫ్రీ నంబర్ 99888 53335 నంబర్లకి కాల్ చేసి నమోదు చేసుకోవాలన్నారు.ఈ నెల 20వ అఖరి తేది లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని 60 సీట్లు మాత్రమే ఉన్నాయన్నారు. కోర్సు వివరములు ఆక్వాటిక్ యానిమల్ హెల్త్ ల్యాబ్ సూపర్ వైజర్,ఆక్వాకల్చర్ టెక్నికల్ సూపర్‌వైజర్ కోర్సు నందు 3 నెలలు పాటు ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణ కాలంలో ఉచిత ఆహారం వసతి కల్పించబడునని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకొన్న అభ్యర్థులకు ప్రభుత్వం సర్టిఫికెట్ ఇచ్చి శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరుగుతుందని తెలియజేశారు. మున్సిపల్ యుపి స్కూల్ ఎదురుగా నైపుణ్య కళాశాలలో సంప్రదించగలరని తెలిపారు.

స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో సిబ్బందితో కలసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ 2024 వరకు జరిగే స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా బాపట్లలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ,గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం, వీధులలో,రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్కులు,బీచ్ వద్ద వ్యర్థపదా ర్థాలు తొలగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-రేపల్లె : ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పట్టణంలోని 24వ వార్డులో షేక్ కరిముల్లాకు చెందిన ఇల్లు మంగళ వారం అగ్నికి ఆహుతి అయిందని రేపల్లె అగ్ని మాపక శాఖ ఇన్‌ఛార్జి అధికారి సాంబశివరావు తెలిపారు. ఇల్లు పూర్తిగా దగ్ధమై ఇంటిలోని సామాన్లు పూర్తిగా కాలిపోయి. సుమారు రూ. 1,50,000 నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపు లోకి తీసుకొచ్చారు. బాధిత కుటుంబం కట్టు బట్టలతో బయటకు వచ్చారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కరిముల్లా కుటుంబాన్ని రేపల్లె రెవిన్యూ శాఖ సిబ్బంది పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. టీడీపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు.

ఈ-పంట నందు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-చీరాల రూరల్ : వ్యవసా యంలో వేసే పంటలను రైతులు ఈ-పంట నందు నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రెవెన్యూ, వ్యవసాయ శాఖలు నష్టపోయిన పంటల ఎన్యూమరేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలోని వాడరేవు, బుర్లవారి పాలెం గ్రామాలలో నలభై ఐదు మంది రైతులకు సంబంధించిన 66.42 ఎకరాలలో మినుము పంట నష్టం జరిగిందని, ఇన్పుట్ సబ్సిడీ కోసం అధికారులకు నివేదిక పంపామన్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్లో 682 ఎకరాల్లో మినుము, వరి, వేరుశెనగలను ఈ పంటలో నమోదు చేశామన్నారు. ఈ పంట నమోదుకు సెప్టెంబర్ నెల 23వ తేదీ చివరి తేదీ అని తెలిపారు. మండలంలో ఆగస్ట్, సెప్టెంబర్ నెలలకు సాధారణ వర్షపాతం 326 మిల్లీమీటర్లని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది,సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నులుపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర -యద్దనపూడి : మండల పరిధిలోని యద్దనపూడి గ్రామంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు,ప్రాథమిక పాఠశాలలు,హైస్కూల్లో 350 మంది విద్యార్థులకు సూపర్వైజర్ సుజాత మాత్రలు పంపిణీ చేయించారు. ఆల్ బెండాజిల్ మాత్రలు ఏఎన్ఎంలు విద్యార్థులకు పంపిణీ చేసి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేళ్ల రమేష్,ఏఎన్ఎం షకీలా భాను,అంగన్వాడీ కార్యకర్త ఆర్. హేమలత,ఆశ వర్కర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

– 91 కేసులు నమోదు, రూ.6.18 లక్షలు అపరాధ రుసుము విధింపు

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం అని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జీ.ఆంజనేయులు, కెవిఎల్ఎన్ మూర్తి అన్నారు. మంగళవారం నిజాంపట్నం మండలంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు బృందాలుగా ఏర్పడి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా 2678 సర్వీసులు (2403 గృహ, 128 వాణిజ్య, 147 ఆక్వా సర్వీసులు) లను క్షుణ్ణంగా పరిశీలించగా వారిలో 3 సర్వీసులు విద్యుత్ చౌర్యం, 88 సర్వీసులు అనధికారికంగా అదనపులోడు వాడుతున్నట్లు గుర్తించి మొత్తం 91 కేసులు నమోదు చేసి రూ. 6.18 లక్షల రూపాయలు అపరాధ రుసుమును విధించినట్లు వారు తెలిపారు. ఎవరైనా అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినియోగ దారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను అందించడానికి విద్యుత్ శాఖ కృషి చేస్తుందన్నారు. వినియోగ దారులు కూడా తమ విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. విద్యుత్ బిల్లుల చెల్లింపుకు ఆన్‌లైన్, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్ పే లేదా ఏపీఈపీడీసీ ఎల్ అధికారిక వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాల న్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డి.విజయ శ్రీనివాస్, పివిఆర్ మల్లికార్జునరావు, బి.హరిప్రసాద్, శ్రీనివాసరావు, సబ్ ఇంజనీర్ కళ్యాణ్,డివిజన్ ఏఈలు, విజిలెన్స్ ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి ఎమ్మెల్యే నిరసన

విశాలాంధ్ర-కురిచేడు : దరిశి పోలీస్ స్టేషన్ ముందు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్య లో వైయస్సార్ పార్టీ నాయకులపైన కార్యకర్తల పైన కేసులో బనాయిస్తున్నారని మంగళవారం శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నం దున నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్య కర్తలు అభిమానులు ఐదు మండలాల నుండి తరలి వస్తున్నందున ముందంజగా పోలీసు వారు ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా కాంగ్రెస్ నాయకులను ఇంటి వద్దనే అరెస్టు చేసి ఇంట్లోనే ఉంచారు. కురిచేడులో వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు మెరువపిచ్చి రెడ్డికి హౌస్ అరెస్టు చేశారు.

పోషక ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-దొనకొండ: గర్భవతులు, బాలింతలు తక్కువ ఖర్చులోనే ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి అని హెల్త్ సూపర్‌వైజర్ ఇన్యాసమ్మ తెలిపారు. స్థానిక బేతేలుపురం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఇన్యాసమ్మ మాట్లాడుతూ చిరు ధాన్యాలు, పెసలు, అలసందలు, శనగలు, కూరగాయలు, పండ్లు, పాలు, గ్రుడ్లు ప్రతి రోజు ఆహారంలో తీసుకోవాలన్నారు. వీధుల్లో పౌష్టికాహార విలువలను తెలుపుతూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఇన్యాసమ్మ, ఏఎన్ఎం లీలాబాయి, ఎంఎల్‌హెచ్‌పీ రూతు, కార్యకర్తలు తదితరులున్నారు.

వరదబాధితులకు విరాళం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : విజయవాడలోని వరదబాధి తుల సహాయార్థం మండలంలోని పలుగ్రామాల నుంచి విరాళా లను ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. మండలంలోని పోతవరం గ్రామం నుంచి రూ. 1,11,111 అందజేశారు. విజయ్కుమార్ అభినందిం చారు. నాగులుప్పలపాడు నుంచి టీడీపీ నాయకులు ఉప్పుటూరి హరినాథ్ రూ. 10వేలు, సనగల ఆంజనేయులు, రూ. 10వేలు, గూడూరి ఝాన్సీ రూ. 10వేలు చుండూరి నాగేశ్వరరావు రూ. 10 వేలు అందజేశారు. వీరికి ఎమ్మెల్యే అభినందించారు.

ప్రపంచ ఓజోన్ దినోత్సవం

విశాలాంధ్ర-రేపల్లె : స్థానిక ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.కోటేశ్వరరావు, ఓజోన్ పొర యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. కెమిస్ట్రీ విభాగాధిపతి బి.కోటేశ్వరరావు మాట్లా డుతూ ఓజోన్ పొర క్షీణతకు గురి చేసే వయువులైన క్లోరో ఫ్లోరో కార్బన్లు, నైట్రస్ ఆక్సైడ్ హాలో కార్బన్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థు లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ లెక్చరర్లు డాక్టర్. నర్సయ్య, డాక్టర్ వివి రవీంద్ర,ఎన్‌సిసి కేర్ టేకర్ బాలగురవయ్య, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసులు ఒంటెద్దు పోకడ- ఆందోళనకు దిగిన వైసీపీ

విశాలాంధ్ర-దర్శి : దరిశి సీఐ రామారావు ఎస్సై మురళి వైఖరిని వైకాపా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది ఒంటెద్దు పోకడ పోతుందని ఆ పార్టీ నాయకులు దుయ్యబడుతున్నారు. ఎస్సై మురళి పచ్చ చొక్కా తొడుక్కున్న టీడీపి గూండా అని శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తీవ్రంగా విమర్శిం చారు. రాజకీయంగా రెండు దశాబ్దాల కాలం నుంచి బూచేపల్లి దర్శి రాజకీయాల్లో ఉండి బూచేపల్లి సుబ్బారెడ్డి ఇక్కడి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. బూచే పల్లి వెంకాయమ్మ ప్రస్తుతం జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, 2009 నుంచి 2014 వరకు మొదటిసారి దర్శి అసెంబ్లీకి ప్రాతినిధ్య వహించారు. ఇంతకాలం ప్రజాప్రతినిధులుగా ఉన్న ఏనాడు ప్రభుత్వ అధికారులను ఉద్యోగు లను పల్లెత్తి మాట అన్న సందర్భం లేదు. ఆ కుటుంబం ఎంతో గౌరవంగా ఉండేది. సౌమ్యులు అన్న పేరు పొందిన బూచేపల్లి కుటుంబం నుంచి ఒక్కసారిగా ఆగ్రహం పెళ్ళుబికింది. స్థానిక పోలీసుల తీరును నిరసిస్తూ మంగళవారం ధర్నాకు పిలుపు నిచ్చారు. కార్యకర్తలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ వెన్నపూస వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, పలు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ. లక్ష విరాళం

విశాలాంధ్ర - రేపల్లె : వరద బాధితుల సహాయార్థం రేపల్లె పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాఘవ విద్యా నిలయం డైరెక్టర్ ముమ్మలనేని గోపి లక్ష రూపాయలు చెక్కును రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కు మంగళవారం అందజే శారు. ఈ సందర్భంగా మంత్రి విరాళం అందజేసిన వ్యాపార వేత్త గోపికి కృతజ్ఞతలు తెలిపారు. పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్,పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పత్రాలు లేని వాహనాలకు ఫైన్

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలం లో ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు ఉండాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హాజరత్తయ్య తెలిపారు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనాలు ఆపి అనుమతి పత్రాలను లేని 20 వాహనాలకు ఫైన్ వే సినట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు ఈ తనిఖీలు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలం లోని ఉప్పుగుండూరు గ్రామంలోని పార్కు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం పెద్దగంజాం తీరంలో నిమజ్జనం చేశారు.

జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిగా వేణుగోపాల్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారిగా డాక్టర్ వేణుగోపాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతి లభించడంతో బాపట్లకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ హనుమంతరావు ఎన్‌టీఆర్ జిల్లాకు బదిలీపై వెళ్లడంతో వేణుగోపాల్ ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎస్ఎంఎల్‌జే విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర - చీరాల : కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత స్థితికి రావాలని పుల్లగూర జయశీలరావు అన్నారు. గత సంవత్సరం జరిగిన ఐపి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం కళాశాల ఆవరణలో నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్‌రావు అధ్యక్షత వహించగా రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు వారి తండ్రియైన పుల్లగూర జయరావు, నలగల ఇజ్రా యేలు జ్ఞాపకార్థం నగదు పురస్కారాలు అందించారు. ఈ సంవత్సరం కళాశాలలో నగదు పురస్కారం అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి నగదు పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. నగదు పురస్కారం అందుకున్న విద్యార్థులు ఎంపిసి మొదటి స్థానం ఐశ్వర్య, రెండవ స్థానం థెరిస్సా, సీఈసీ మొదటి స్థానం రాజేష్, రెండవ స్థానం రాజేష్ అందుకున్నారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-బల్లికురవ : వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యవంతులుగా ఉంటారని ఎంపీడీవో రాంబాబు అన్నారు. మంగళవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అధికారులు ఎంపీడీవో కార్యాలయం నుండి బల్లికురవ నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం ద్వారా ప్రకృతి ఆహ్లాదకరంగా ఉంటుందని, ప్రాణకోటికి జీవనాధారమైన ఆక్సిజన్ శాతాన్ని పెంచి కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఈఓపిఆర్డి సుమతి వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాపట్ల రైల్వే స్టేషన్‌లో సులభ కాంప్లెక్స్ పున:ప్రారంభించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల రైల్వే స్టేషన్ ఎదురు ఉన్న సులభ కాంప్లెక్స్ పున:ప్రారంభించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సులభ కాంప్లెక్స్ ఓపెన్ చేసి బాపట్ల మున్సిపాలిటీకి ఆదాయం చేకూర్చాలని తెలిపారు. బాపట్ల మున్సిపాలిటీలో యాచకులు, అనాథలు చనిపోయినప్పుడు వారి భౌతిక దేహాన్ని రిక్షాల మీద తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలో ఉన్న అంబులెన్స్ ద్వారా అనాథ శవాలను ఖననం చేయడానికి ఉపయోగించాలని కోరారు. బహుజన సమాజ్ పార్టీ నియోజవర్గ ఇన్‌ఛార్జ్ గుదే రాజారావు, దళిత ఐక్యవేదిక జేఏసీ కన్వీనర్ తురుమెళ్ళ అమ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవం

విశాలాంధ్ర-రేపల్లె : స్థానిక ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె నందు జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని మంగళ వారం నిర్వహించారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది, కళాశాలను సందర్శించి విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందజే శారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ ఏ.కోటేశ్వరరావు, ఐక్యూ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.నర్సయ్య, కెమిస్ట్రీ లెక్చరర్లు బి.కోటేశ్వరరావు, డాక్టర్ వివి రవీంద్ర, ఎన్ఎస్ కేర్ టేకర్ బాలగురవయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్సు సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-చెరుకుపల్లి : జన విజ్ఞాన వేదిక రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 8,9,10 తరగతుల విద్యార్థు లకు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు దీనికి సంబంధించి గోడ పత్రికను మంగళవారం కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి పులి లాజర్, ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ వన జాక్షి, జన విజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి ఆవిష్కరించారు. మండల పరిధిలోని అన్ని యాజమాన్య ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈనెల 25న పాఠశాల స్థాయిలో ఈ చెకుముకి సైన్ సంబరాల్లో పాల్గొనాలని తెలిపారు. అక్టోబర్ 1న మండల స్థాయి సంబరాలు జరుగుతాయని వారు తెలిపారు. వివరాలకు 9618177825 నెంబర్ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో తాత సుబ్బారావు, బొమ్మిడి శ్రీనివాసరావు, వాకా మోహన్ శ్రీనివాస్, కాటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ఎంపీపీ రామరాజు అన్నారు. మంగళవారం పిట్టలవాని పాలెంలోని సచివాలయంలో ఎంపీడీవో మారుతి శేషమాంబ అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ఎంపీపీ రామరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించిన అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ-2024 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించ కోవడం జరుగుతుందన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఎంతగానో ఉందని ప్లాస్టిక్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్లు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యావనంలో విరిసిన పేదింటి కు'సుమం"

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కృషి పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యం ఉన్నా, అన్ని అవంతరాలు ఉన్నా, విజయం నీ బానిస అవుతుందని ఆ పేదింటి కుసుమం' నిరూపించింది. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబంలో పుట్టి ఉన్నత లక్ష్యంలో ముందుకు సాగింది. ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో 594 మార్కులు తెచ్చుకొని మెడికల్ సీట్ సాధించింది. గుంటూరు జీజీహెచ్‌లో ఎంబీబీఎస్కు కౌన్సిలింగ్లో ఎంపికైంది. ఆమె కృషికి తగ్గట్లు ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో 594 మార్కులతో మెడికల్ సీట్ సాధించింది. అనంతరం కౌన్సెలింగ్లో గుంటూరు జీజీహెచ్లో మెడికల్ సీట్ సాధించింది. మెడికల్ సీట్ సాధించిన విద్యార్థిని సుమను పలువురు అభినందించారు.

తల్లిదండ్రులు కూలీలే : మున్నంగి రవితేజ, అనందకుమారి ఇద్దరు దినసరి కూలీలు, రవితేజ సెంట్రింగ్ పనులు చేస్తున్నాడు. ఆనందకుమారి కూడా నిత్యం కూలికి వెళుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరి కుమారుడు, బీఎస్సీ నర్సింగ్ చేస్తున్నాడు. కుమార్తె ప్రస్తుతం మెడికల్ సీటు సాధించినప్పటికీ, ఫీజు చెల్లించడం కూడా వీరికి ఆర్థిక భారమే. ఈ నేపథ్యంలోనే పలువురు గ్రామస్థులు తమవంతు ఆర్థిక సహకారం అందిస్తున్నారు.

మెడికల్ అంకాలజీ చేయాలని ఉంది : సుమ మెడికల్ సీటు సాధించడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం నా లక్ష్యం ఎంబీబీఎస్ పూర్తి చేసి అంకాలజీ విభాగంలో స్పెషలైజేషన్ చేయాలని ఉంది. తద్వారా భయంకరమైన కేన్సర్ నుంచి కొంతమందికైనా సహాయం చేసే అవకాశం ఉంది. ఇక నాకు పదో తరగతి వరకు మెరుగైన మార్కులే లక్ష్యంగా ఉండేవి. ఇంటర్లో బి.ఆర్. అంబేడ్కర్ సాంఘీక సంక్షేమ శాఖ ఇంటర్/ఐఐటీ/నీట్ అకాడమీలో శిక్షణ నాకు బాగ ఉపకరించింది. అక్కడి నుంచే నాకు డాక్టర్ కావలనే లక్ష్యం మరింత బలపడింది. ప్రస్తుతం అంకాలజీలో స్పెషలైజేషన్ చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాను.

ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ సంవత్సరం జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బీజేపీ నాయకులు నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి 75 కేజీల కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, భవనాసి ఆంజనేయులు, దూదేకుల బాదుల్లా పాల్గొన్నారు.

స్వచ్ఛ రేపల్లెగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పట్టణాన్ని స్వచ్ఛ రేపల్లెగా తీర్చిదిద్దు దామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. రేపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని పట్టణంలోని ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద నుండి ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశాన్ని మనమే స్వచ్ఛందంగా శుభ్రపరుచు కోవాలని ప్రతిజ్ఞ చేయిం చారు. చీపుర్లు పట్టి వీధులను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధులకు దూరంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివ రావు అన్నారు. కమిషనర్ సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాతి ముఖ మండపం నిర్మాణానికి లక్ష విరాళం

విశాలాంధ్ర -అద్దంకి : ప్రసిద్ధి పుణ్యక్షేత్రం సింగర కొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న రాతి ముఖ మండపం నిర్మాణానికి పంగులూరు మండలం చందలూరు గ్రామానికి చెందిన అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ వారు మంగళవారం లక్ష రూపాయల విరాళముగా చెక్కును దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సుభద్రకు అందజేశారు.

రాష్ట్రాన్ని గ్రీన్ ఏపీగా మార్చుదాం

విశాలాంధ్ర-టంగుటూరు : పచ్చదనాన్ని పెంపొందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం, తూర్పు నాయుడు పాలెంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొని మంత్రి మొక్కలు నాటారు. సహజవనరులు, అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న ఐదేళ్లలో ఏపీని గ్రీన్ ఏపీగా మార్చుదాం, దీనికి ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఒక మొక్కను నాటాలని మంత్రి పిలుపునిచ్చారు.

పాఠశాలకు బల్లలు బహూకరణ

విశాలాంధ్ర-పర్చూరు: ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.1.50 లక్షల విలువ గల 45 బల్లలను మార్టూరు, చిలకలూరిపేట రోటరీ క్లబ్‌ల సహకారంతో అందించారు. రోటరీ వారికి పాఠశాల కరస్పాండెంట్ గోరంట్ల పున్నయ్య ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు కోటేశ్వరరావు, సాంబశివరావు, ప్రతినిధులు జేవీ మోహనరావు, ఐ.ఆంజనేయులు, కె.రవిబాబు, రావి అంకమ్మ చౌదరి, పి.ఆంజనేయులు, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం పెంట్యాల పావని, టీచర్స్ ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కాకర్ల సాంబశివరావు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ కౌన్సిల్ హాలులో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ 2024 వరకు జరిగే స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం, వీధులలో, రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్కులు, బీచ్ వద్ద వ్యర్థపదార్థాలు తొలగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ, మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు, పారిశుద్ధ్య శాఖ ఇన్చార్జి అధికారి సురేంద్ర కుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షులు పట్టాభి రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలి : ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నియోజకవర్గంలోని ఆరు మండలాలలో రైతులకు, ప్రజలకు, గ్రామాలకు ఉపయోగకరంగా ఉండే పనులను గుర్తించాలని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆయా మండలాల ఏపీఓలకు సూచించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఏపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనులు నాణ్యమైనవిగా ఉండాలని, అదే విధంగా రైతులకు, ప్రజలకు ఉపయోగంగా ఉన్న పనులను గుర్తించి వాటిని ప్రారంభించాలని ఆయన చూపించారు. గ్రామ స్థాయిలో ఏమైనా సమస్యలు వచ్చినచో తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో గిద్దలూరు, కొమరోలు, రాచర్ల, బి పేట, కంభం, కందుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చు అని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య,టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు.మంగళవారం నిజాంపట్నం లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా వారు హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించిన అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ - 2024 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలు, పట్టణాల పరిశుభ్రత ఉంచుకోవడం అని తద్వారా గాంధీజీ కలలు కన్న అభివృద్ధిని సాధించే అవకాశం ఉంటుందన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రతపై పూర్తి అవగాహన కలిగి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షాకీర్ పాషా, సర్పంచ్ పోలేరమ్మ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం గృహం ప్రారంభం

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలం పి.గుడిపాడు గ్రామంలోని పేదల సొంత ఇంటి కల ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ పథకం ద్వారా గృహం పూర్తిచేసుకుని సొంత ఇంటిలోకి చేరిన లబ్ధిదారులకు అభినందనలు తెలుపుతూ వారి గృహ ప్రవేశాలను అధికారులు నాయకులు మంగళవారం ప్రారంభించారు. ప్రధానమంత్రి కల వారి పుట్టినరోజు సందర్భంగా లబ్ధిదారు నికి అందించినందుకు చాలా ఆనందంగా ఉందని గ్రామస్తులు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధి అధికారి డి.సురేష్ బాబు, ఏపీఎం అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర - నిజాంపట్నం : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన నిజాంపట్నంలోని ఏజికే పేటలో నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ వినాయకుని విగ్రహమును ప్రతిష్టించారు.వినాయక చవితి పండుగ ప్రారంభం నుంచి వినాయకునికి భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళవారం లడ్డును వేలం పాట నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల్లో మేళా తాళాలతో, డీజే పాటలతో సందడి చేస్తూ ఊరేగింపుగా వినాయకునికి నిమజ్జనానికి తీసుకువెళ్లారు.

డాక్టర్ లక్ష్మికి బాసటగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు మంగళవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వందరోజుల మన ప్రభుత్వ పాలనపై యువనేత లోకేష్ చేస్తున్న కృషిని డాక్టర్ లక్ష్మి కొనియాడారు. అదే విధంగా మన రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ మనది అభివృద్ధి బాట, వైసీపీ విధ్వంసాల బాట అందుకే మీరు కూడా ప్రజాసేవలో ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ ప్రభుత్వ పథకాలను అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాలని నారా లోకేష్ లక్ష్మికి తెలిపారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసుకొని మన కూటమి ప్రజా పాలన దర్శిలో ప్రతి ఇంటికి చేరేందుకు మీరు మన ప్రతినిధిగా పని చేయాలని నారా లోకేష్ ఆకాంక్షించారు. మీరు చేస్తున్న కృషిని నేను చూస్తున్నానని, ఒక మహిళా డాక్టర్‌గా మీ సమయాన్ని ప్రజల్లో ప్రజల కోసం కేటాయిస్తూ పని చేస్తున్న విధానం ప్రజల్లో మంచి స్పందన కనిపిస్తుం దని, అందుకు సంబంధించిన ప్రతి విషయం నాకు తెలుసు అన్నారు. సాంకేతికంగా ఓడిన చోటే మన ప్రభుత్వం ప్రతినిధిగా దర్శిలో పనిచేయాలని కోరారు. తుఫాన్ విరాళాలు సేకరించడంలో మీరు చూపిన చొరవ అభినందనీయమన్నారు. ఇదే ఒరవడితో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, మన నా సహచర మంత్రి వర్గం నిన్న తుఫాను ఎలా ఎదుర్కొన్నామో ఎలా కష్టపడ్డామో చూశారన్నారు. అందరూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని లోకేష్ వివరించారు. అదేవిధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జిగా దర్శి నియోజక వర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీలో అందరిని కలుపుకొని ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన ప్రతినిధి మీరే అని ఆయన అన్నారు. దర్శిలో తెలుగుదేశం పార్టీని పటిష్ట పరిచేందుకు కృషి చేయాలని కోరారు. ఇలా లోకేష్, పల్లా శ్రీనివాస్ భేటీ ఎంతో స్ఫూర్తిని కలిగించిందన్నారు. దర్శి నియోజక వర్గ అభివృద్ధిపై చర్చ జరిగిందని, లోకేష్ సహకరం స్థానిక హామీ ఇచ్చారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛతాహి సేవాలో అందరూ పాల్గొనాలి

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని మేదరమెట్ల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి ఆదేశాల మేరకు మంగళవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులతో మానవహారం నిర్వ హించి గ్రామాల్లోని అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవ డమే ధ్యేయమని మండల అభివృద్ధి అధికారి డి.సురేష్ బాబు అన్నారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 1 వరకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామస్థాయి అధికారులకు సిబ్బందికి తెలియజేశారు. మేదరమెట్ల సర్పంచి బొనిగల ఎలిశమ్మ, ఉప సర్పంచ్ మన్నె దుర్గారావు, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీకాంత్,ఏపీవో కోటేశ్వరి, ఆరోగ్య సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం క్రింద గృహప్రవేశాలు

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పోటు మెరక గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ అవాస యోజన పథకం క్రింద నిర్మాణం పూర్తి చేసుకున్న ఇల్లు గృహ ప్రవేశాల కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం సచివాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాగిత హనుమ,మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికీ ఇళ్లు మంజూరు

విశాలాంధ్ర-ఒంగోలు : అర్హులైన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) - 2.0 పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఒడిషాలోని భువనేశ్వర్ లో విడుదల చేశారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు జిల్లా హౌసింగ్ అధికారి పి. శ్రీనివాస ప్రసాద్, ఇతర ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.ఈ.లు, వర్క్ ఇన్స్పెక్టర్లు వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఇళ్ల మంజూరు పత్రాలను, పూర్తయిన ఇళ్లకు సంబంధించిన తాళాలను వారి చేతికి కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. రమేష్, మెప్మా పిడి. రవికుమార్,డి.ఆర్.డి.ఏ. పిడి. వసుంధర, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సొంతింటి కల నిజం చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పేదవారి సొంతింటి కలను నిజం చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉయ్యాలవాడ పంచాయతీలోని సింగంపల్లె గ్రామంలో పియమ్ఏవై లబ్ధిదారుల పక్కా గృహాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు మేళతాళాలతో, పూలమాలలు,శాలువాలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి నివాస గృహం ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గృహాలను మంజూరు చేస్తామన్నారు. అందచేస్తామన్నారు.గృహ యజమానులకు ప్రభుత్వ ధ్రువ పత్రాలను అందచేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రధానమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి,జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య, మునిస్వామి రెడ్డి,అల్లూరిస్వామి,రవి,కాంత్, వెంకీ,శేషయ్య, రంగ నాయకులు, సర్పంచులు,మాజీ సర్పంచులు టీడీపీ ముఖ్య నాయకులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : విశ్వకర్మ జయంతిని పురస్కరించు కొని మంగళవారం రేపల్లె పట్టణంలోని ఓల్డ్ టౌన్ పీర్ల పంజా సెంటర్లో రేపల్లె విశ్వబ్రాహ్మణ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను యజ్ఞ మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత గణపతి పూజ,శ్రీ విశ్వకర్మ భగవానుడికి పూజ, యజ్ఞ హోమం, వైభవంగా భక్తులు నిర్వహించారు. విశ్వకర్మ జెండాను అసోసియేషన్ ప్రతి నిధులు ఎగరవేశారు.ఈ సందర్భంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు, జనసేన పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్,ముఖ్య అతిథులుగా విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విశ్వకర్మ జయంతి వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వాడపల్లి ప్రసాద్ రావు,కార్యదర్శి మాచర్ల ఫణి కుమార్,ఉపాధ్యక్షులు రావూరి చంద్రశేఖరాచారి, జనసేన పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దేవరపల్లి గురుబ్రహ్మేశ్వరరావు, జనా కృష్ణ, మోగదం పురం వెంకటేశ్వరరావు,మానేపల్లి నాగరాజు, కోసూరి శివకుమార్,శివ నాగేశ్వరరావు,బి. విరాజేశ్వరరావు, నాగేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.